PUBLISHED SIMULTANEOUSLY FROM MADRAS & VIJAYAWADA

ఆంధ్రపత్రిక

ఆంధ్రపత్రిక చందా వివరాలు

	పోస్టుద్వారా రు. పై.	వీధులద్వారా రు. పై.
1 సంవత్సరానికి	51-00	44-00
6 నెలలు	25-50	22-00
3 నెలలు	12-75	11-00
1 నెల	4-25	3-75

Regd No. M. 1118 FOUNDER PRASODHARAKA K. NAGESWARA RAO సంపుటం 54 సంచిక 254

మదరాసు సోమవారం 18.12.67 ★ THE ANDHRA PATRIKA 6 పుటలు 12 పైసలు (విమానంద్వారా 16 పైసలు)

విజ్ఞాన్ని నిష్పక్షపాతంగా, నిష్పాక్షికంగా వెల్లడిలిగిన రాజకీయ వారపత్రిక
"జ్వాల"
సర్వాంగ సుందరంగా అందరికీ ఆకర్షణీయంగా
1968 జనవరి 26 న వెలువడుతుంది
వివరాలకు, ఏజన్సీ షరతులకు : మేనేజరు, జ్వాల, కాంగ్రెసు లేనీను రోడ్డు, విజయవాడ—2

ఈతకోసం వెళ్ళిన ఆస్ట్రేలియా ప్రధాని

శ్రీ హాల్టు అంతర్ధానం

పోర్టుసీ ప్రాంతం అంతటా అన్వేషణ

మునిగిపోయి వుండవచ్చునని అనుమానం

పోర్టుసీ, డిసెంబరు 17:

ఆస్ట్రేలియా ప్రధాని శ్రీ హెరాల్డుహాల్టు యివ్వాళ ఈతకని బయలుదేరి కనిపించడం లేదు. ఆయన మునిగిపోయివుంటారని భావించబడుతోంది. ఆయన వయస్సు 59 సంవత్సరాలు. ఈతంటే ఆయనకెంతో మక్కువ.

శ్రీ హెరాల్డ్ ఈతకు వెళ్లిన ప్రాంతం అంతా యివ్వాళ చీకటిపడే వరకు గాలించారు. ఈ అన్వేషణలో దాదాపు 1000 మంది నౌకాబలం, యితర సిబ్బంది పాల్గొన్నారు. ఈ అన్వేషణ భూమిమీద, సముద్రంలో నిమానంమీదనుంచి జరిగింది.

స్థానికకాలమానం ప్రకారం 9 గంటలవేళ నౌకాదళానికి చెందిన గజ ఈతగాళ్లు చీకటి పడేందున అన్వేషణ కొనసాగించడం అసాధ్యమైనదన్నారు.

అంతకుముందు ఒక సీనియర్ పోలీసు అధికారి చీకటిలో గాలింపువల్ల ప్రయోజనం వుండబోదన్నారు. అయితే నౌకాదళాధికారులు 'ఫ్లడ్‌లైట్ల'ద్వారా రాత్రి అంతా లూ అన్వేషణను కొనసాగిస్తామని ప్రకటించారు.

తమ గృహానికి సుమారు రెండు మైళ్ల దూరంలో ఉన్న సముద్రంలో మధ్యాహ్నం 1—40 కి (03—40 జి ఎం టి) శ్రీ హాల్ట్ ప్రవేశించారు. కొంతసేపు మునిగి ఈతకొట్టిన తరువాత ఆయన, ఉపరితలానికి రాకపోయేసరికి, ఆయన వెంట వచ్చిన వ్యక్తి, సహాయం కోసం పెద్దగా కేకలు పెట్టారు.

ఆ సమయంలో సముద్రం అల్లకల్లోలంగా ఉన్నట్లు ఒకవార్త సంబంధితోయవస్తున్నది.

విక్టోరియాతీరంలో ప్రమాదభరితమైనదిగా పేరుమోసిన అలలబారుకు శ్రీహాల్ట్ గురిఅయి ఉండవచ్చునని, లూ అలలు రెండురోజులుగా మరీ ఉధృతంగా ఉంటున్నాయని స్థానికులైనవారు కొందరు తెలియజేశారు.

కొంతసేపు ప్రశాంతంగా ఈదటానికి అడ్డు తనకు బాగా పరిచయమైన చోటకు పోతున్నట్లు ఆయన లాంఛనంగా చెప్పుతున్నదని ధృవపడినవార్తలు కొన్ని వెల్లడిచేశాయి.

తాం యివ్వబడినట్లే వెరుస్తున్నా మావటానికి మనిషి దృష్టంగా కనిపిస్తారు. ఆస్ట్రేలియన్లలో డేపాధారు ఛ్యాన్ని ప్రోత్సహించటానికి, శ్రీ హెచ్ వర్డ్ శ్రీ హాల్ట్ దేశవ్యాప్తం ఉద్యమం ప్రారంభించిన్నారు. దానికి ఉన్నతంగా అన్ని వర్గాలనుంచి మద్దతుగూడా లభించింది. ఆయన గట్టి ఈతగాడు.

అయితే ప్రధాని కందకం ఒకటి యిటీల దృష్టి తినటంవల్ల కందకాలు ముడుచుగుపోయే ఒక విధమైన వ్యాధికి ఆయన గురిఅయి ఉండవచ్చునని గూడా కొన్ని వార్తలు సూచిస్తున్నాయి.

మునక ఈతకు వెళ్లేటప్పుడు అందుకు తగిన ఆయుధాలనుగాని, యితర సామగ్రులను గాని శ్రీ హాల్ట్ తీసుకు పోనందునవల్ల షార్కుచేప దెబ్బకు ఆయన గురి అయి ఉండవచ్చునని గూడా మరి కొందరు సూచిస్తున్నారు. విక్టోరియా సముద్రజలాల్లో యీ తరహాలో షార్క్ ప్రమాదం అధికం. అయితే ఈతగాండ్రను, మునిగి ఈదేవారిని అది దెబ్బకొట్టటం తక్కువ అని ఈత లోతు పాతులు తెలిసినవారు అంటున్నారు.

క్రిందటి సంవత్సరం ఆరంభంలో సర్ రాబర్ట్ మెంజీస్ అనంతరం శ్రీ హాల్ట్ ఆస్ట్రేలియా ప్రధానమంత్రి అయినారు. విమానాల్లోను, సముద్రంలోను, భూమిమీద కొనసాగుతున్న చర్యలపై ఒకవైపు చీకటు క్రమక్రమం పెరుగుతూవుండగా శ్రీ హాల్ట్ బయాశ: మృతిచెంది ఉండటం సంభవమని వార్తలు అందాయి.

శ్రీ హాల్ట్‌ను గురించి ఏ వార్త వినిపించటంలో నే వాణిజ్య మంత్రి, డాన్‌చిన్, లిబరల్ పార్టీ నమ్మకమైన అధ్యక్షుడు డేవిడ్ లెంబి లిబ్రమన్ లూ ఆయన పార్టీలు ఒక ఆటోకు ప్రతే కమైన పాదన పామాగ్రులు అమర్చబడిన ఒక డైవింగ్ బోటును ఉరికించటమైంది.

శ్రీ హాల్టుతోకూడా మరో నలుగురు స్నేహితులు వున్నారు. వారినిగురించి కూడా ఏమీ తెలియటంలేదు. వారిపేర్లు కూడా ఎవరూ చెప్పడంలేదు.

సైవార్తల అనంతరం వచ్చిన వార్తలను పురస్కరించుకొని, ఆస్ట్రేలియా ప్రధాని శ్రీ హాల్ట్ అచ్చట ఈతలాడుతూ వుండగా మునిగిపోయి వుంటారని భావించబడుతున్నది. ఆస్ట్రేలియా బ్రాడ్‌కాస్టింగ్ కమిషన్‌వారు గూడా ఆయన అచ్చట ఈతలాడుతూ వుండగా మునిగిపోయి వుంటారని భావిస్తున్నది. అలాగే ఈవార్త తమకు ఎట్లా అందింది అబ్రాడ్‌కాస్ట్ కమిషన్‌వారు చెప్పలేదు. ఆస్ట్రేలియాప్రధాని తమ విశ్రాంతి గృహం సమీపంలోనే ఈతకని జలంలోనికి దిగారని వారు అనంతరం విడుగంటల తర్వాత ఈతరమైన వార్త పుట్టింది.

పోర్టుసీ సమీపంలో-దాదాపు రెండుమైళ్ల దూరంలో శ్రీ హాల్ట్ స్వంత విశ్రాంతి గృహం వుంది. స్థానిక కాలమానంప్రకారం ఆయన 13-40 కి నీళ్లలోకి దూకారు. గంట అనంతరం గూడా సైకి రాలేదు.

ఆస్ట్రేలియా వాణిజ్యశాఖామంత్రి శ్రీ డాన్‌చిన్ దేశవ్యాప్తంగా ఆందోళనతో ప్రకటించారు. అన్వేషణలో పోలీసులు నౌకాబలం అండ పూర్తిగా పుంటూనేవున్నారు.

ప్రధాని శ్రీ హాల్ట్ భార్య శ్రీమతి జీన్, డిప్యూటీ ప్రధాని శ్రీ జాన్ మెక్ యూవెన్ లు కాంబెర్రా నుంచి మెల్‌బోర్న్‌కు బయలుదేరారు. వీరు ప్రత్యేక హెలికాప్టర్లలో బయలుదేరి వెడుతున్నారు.

ప్రధానమంత్రి కోడలు శ్రీమతి జారీ శైన్‌హాల్ట్ తమ మామగారు స్థానిక కాలమానం ప్రకారం 11—00 గంటలకు విశ్రాంతి భవనం నుంచి బయలు దేరారని, అప్పుడు ఆయనతో మరో నల్గురు మిత్రులు వున్నారని చెప్పారు.

"చేపలుపట్టే, సాధనాలను అతను వెంట పెట్టుకు పోలేదు" అని కూడ ఆమె అన్నారు.

జాన్ పాట్లర్‌కు 20 ఏళ్ల శిక్ష

అమెరికా నాజీనేత హత్య ఉదంతం

ఆర్లింగ్టన్ (వర్జీనియా), డిసెంబర్ 17: అమెరికా నాజీ నాయకుడు శ్రీ జార్జి లింకన్ రాక్‌వెల్‌ను హత్య చేశాడన్న ఆరోపణపై శ్రీ జాన్‌పాట్లర్‌కు విన్న 20 ఏళ్ల శిక్ష విధించబడింది.

శ్రీ పాట్లర్ వయస్సు 27 సంవత్సరాలు. లోగడ నాజీపార్టీలో సభ్యుడుగా వుండేవాడు.

వియత్నాంగ్‌తో మిశ్రమ ప్రభుత్వం ప్రసక్తేలేదు

దక్షిణ వియత్నాం అధ్యక్షుని విస్పష్ట ప్రకటన

సైగాన్, డిసెంబర్ 17:— జాతీయ విముక్తి సంఘటన లేదా అందులోని జాతీయ వర్గంతో కలసి మిశ్రమ ప్రభుత్వం ఏర్పాటు చేసే అవకాశం ఏదీలేదని దక్షిణ వియత్నాం అధ్యక్షులు శ్రీ గుయెన్—వాన్—తియూ మొన్న స్పష్టంగా ప్రకటించారు. వారే గనుక నిజంగా జాతీయవాదులయితే మాతో తిరిగి ఎందుకు కలవకూడదు? అని ప్రశ్నించారు.

క్రిస్మస్, మాతన సంవత్సరం, సందుకల సందర్భంలో యుద్ధవిరమణల గురించి వ్యాఖ్యానిస్తూ ఆలాటి ప్రస్తావనలు ఉత్తర వియత్నాం ఇదివరలో పాటించలేదని, దీర్ఘకాలం పోరు నిలుపుదల కన్యూనిస్టులకు వారా లాభకరమని సూచించారు.

మిశ్రమ ప్రభుత్వంలో గనుక వియత్నాంగ్‌లను చేరనిస్తే వారు అధికారం చేజిక్కుకోవడానికి ప్రయత్నిస్తారని పట్టుబడిన కిన్ని పత్రాలు తెలుపుతున్నట్లు అమెరికా విదేశాంగశాఖ ఒక ప్రకటన చేసింది. వియత్నాంగ్‌లు విన్న న్యూయార్కులో పంచిపెట్టిన కార్యక్రమ వివరణ పత్రంలో హనోయ్ పైభాగం మారిన సూచన ఏమీ కనుపించడం లేదని తెలిపింది.

సమితిలో దక్షిణ వియత్నాం రాయబారి శ్రీ గుయెన్—హు—బి ఒక ప్రకటనలో జాతీయ విముక్తి సంఘటన దక్షిణ వియత్నాం యొక్క ప్రధాన ప్రతినిధిగా గుర్తింపబడాలని సూచించారు. సైనిక రంగంలో పైచేయి వచ్చినప్పుడు రాజకీయ రంగంలో ఏదో సాధిద్దామని వారు ఎత్తు వేసినట్లు ధ్వనివల్ల స్పష్టమవుతోందని పేర్కొన్నారు.

పోరుల ఆస్తిపాస్తులను దోపిడీచేయడంలో సైనికి దక్షిణ వియత్నాం ఉపాధ్యక్షుడు శ్రీ గుయెన్—కావ—కై ఒక పాత్రధారి చేశారు.

మధ్య వియత్నాంలోని బాన్—సాన్ తియు ప్రాంతంలో 14, 15, తేదీలలో జరిగిన పోరాటాలలో 115 మంది ఉత్తర వియత్నామీస్‌ను అమెరికాసైన్యం హతమార్చిందని సైగాన్‌లో ఒక ప్రకటన తెలుపుతోంది.

లావోస్‌పై హనోయ్ సైన్యాల దాడి

ఉత్తరవియత్నాం సైనిక వర్గాలు ఒకటి దక్షిణలావోస్‌లోని లిటుస్తాన్ తిరుగుబాటు గతవారంలో దాడి జరిపి పేష నష్టాలు కలిగించిందని వియాంటియన్‌లో ఒక ప్రకటన వెలువడింది. అయితే ఉత్తరవియత్నాంలో 40 మంది చనిపోయారు.

నీపాప్రాంతంలో ప్రధాని పర్యటన

షిల్లాంగ్, డిసెంబరు 17 : ప్రధాని మంత్రి శ్రీమతి ఇందిరాగాంధీ నీపా ప్రాంతంలో మూడురోజులపాటు పర్యటించటానికి యీనెల 25 న లేక్ పూర్ కు రానున్నట్లు యిక్కడ అధికారులు ప్రకటించారు.

ప్రధానితోపాటు అస్సాం, బెంగాల్‌ల గవర్నర్ శ్రీ విష్ణుసహాయ్, గవర్నర్ సలహాదారు శ్రీ పి. ఎస్. బూర్లాలు యీ పర్యటనలో పాల్గొంటారు.

లేజ్‌పూర్‌లో ప్రధానికి లస్సాం ముఖ్యమంత్రి శ్రీ బి. పి. చాలిహా, రాష్ట్ర మంత్రులు స్వాగతం యిస్తారు.

నక్సల్‌బరీ ప్రాంతంలో చేతిబాంబు స్వాధీనం

సిలిగురి, డిసెంబర్ 16 : నక్సల్‌బరీ ప్రాంతంలో యిక్కడు 13 మైళ్లప్రాంతంలో ఒక గ్రామంలో పోలీసులు ఒక యింటిపై దాడిచేసి ఒక చేతిబాంబును, 15 వాడని బాంబులను స్వాధీనం చేసుకున్నారు.

ఆ యింటి యజమాని శ్రీ ధనబహదూర్ గురుంగ్‌ను అరెస్టు చేశారు. నక్సల్‌బరీ కిల్లాల సందర్భంగా రేయనపై అరెస్టు వారంటు వున్నది.

గత వారం రోజులలో బురాంబ్ ప్రాంతంలో 50 మంది తీవ్రవాదులను పోలీసులు అరెస్టు చేసినట్లు అధికార వర్గాలద్వారా తెలియవచ్చింది.

జి. టి. ఎక్స్‌ప్రెస్ ఇంజన్, బోగీల జప్తు!

హైదరాబాదు, డిసెంబర్ 16. ఆంధ్రప్రదేశ్ హైకోర్టు డేవిడ్ లెంబి సిల్ సెంట్రల్ రైల్వే జనరల్‌మేనేజరు దాఖలు చేసిన రెండు పిటిషన్లను విచారించి అప్పులు వసూలు చేయడానికి ఈ ఇంజన్, బోగీలను జప్తు చేయవలసిన కోరుతూ ఇచ్చిన తీర్పు రద్దు చేస్తూ తీర్పు యిచ్చింది.

దాఖలైన రైల్వేలు 1967 జనవరి 10న హైకోర్టులో అప్పీలు దాఖలు చేశారు. వ్యాజ్యకర్తలు శ్రీ కుసుంకుమార్ దానిని లంగీకరించారు.

గురువారంనాడు ప్రధాన న్యాయమూర్తి శ్రీ పి. జగన్మోహన్‌రెడ్డి, న్యా. శ్రీ కుప్పుస్వామి లతో కూడిన డివిజన్ బెంచి అప్పీలు (లేదా) సవరణ, అనుమతి కోరుతూ దాఖలైన పిటిషన్ ప్రకారం ఇంజన్ బోగీలను జప్తు చేయడానికి విచారించలేదు.

ఆస్ట్రేలియాలో తిరుగుబాటు సైన్యాల శరణాగతి

ఆర్లింగ్టన్, డిసెంబర్ 17 తిరుగుబాటు జరిపిన ఆస్ట్రేలియా సైనికదళాలు లొంగిపోవటంతో మాజీ పదాతిబలాం అధిపతి కర్నల్ జిబిరీ నాయకత్వాన రేగిన సాయుధ తిరుగుబాటు అణగిపోయినట్లు రాత్రి అధికారికంగా ఒక ప్రకటన జరిగింది.

ఇదిలా ఉండగా ఆస్ట్రేలియా మొదటి సైనికజిల్లా సేవాని మేజర్ సయిద్ అబీద్ ఆత్మహత్య గావించుకున్నారని గూడా అధికారికంగా ప్రకటించటం జరిగింది.

రెండు సంవత్సరాలుగా అధికారంలో వున్న ప్రధానమంత్రి లౌమెదీస్ ప్రభుత్వంపై తిరుగుబాటు లేవదీసిన కర్నల్ జిబిరీకోసం యింకా అన్వేషణ సాగుతూనే వుంది. కర్నల్ జిబిరీ వయస్సు 37 సంవత్సరాలు. ఆయనగమక పట్టుబడేపక్షంలో కాల్చి చంపివేయవలసినదిగా ఉత్తరువు చేయడమైంది.

ఈ తిరుగుబాటును నమ్ముచేసిన ఎల్ ఎఫెన్ ప్రాంతంలో తిరిగి మామూలు పరిస్థితి ఏర్పడ్డదనీ, అక్కడి రక్షణలకు ప్రభుత్వంపట్ల భక్తి ప్రపత్తులుగల సైన్యాలు గస్తీ తిరుగుతున్నట్లు, అక్కడినుంచి ఆస్ట్రేలియన్స్‌కు వస్తున్న ప్రయాణీకులు చెపుతున్నారనీ యీ ప్రకటన పేర్కొన్నది. ఎల్ ఎఫెన్ ఆస్ట్రేలియన్స్‌కు నైఋతిదిశగా 46 మైళ్ల దూరంలో ఉంది.

తిరువేంద్రంలో ఆంధ్రప్రదేశ్ గవర్నర్ డిశంబర్ 27 న హైదరాబాద్‌కు రాక

తిరువేంద్రం, డిశంబర్ 17: ఆంధ్రప్రదేశ్ గవర్నర్ శ్రీ పట్టంతానుపిళ్లై, సతీసమేతంగా యీ ఉదయం యిక్కడికి వచ్చారు.

గవర్నర్ దంపతులు, కేరళలో పదిరోజులు గడిపినమీదట డిశంబర్ 27 న హైదరాబాద్‌కు తిరిగి వెళ్తారు.

సమస్యల పరిష్కారంకోసం రచ్చకెక్కటం తగదు

నిగ్రహం అవసరమని విద్యార్థులకు ముఖ్యమంత్రి బ్రహ్మానందరెడ్డి విజ్ఞప్తి

హైదరాబాద్, డిశంబర్ 17: నిగ్రహంతో వ్యవహరించవలసిందని, సమస్యలను రచ్చకు వుండదని ముఖ్యమంత్రి ఈడ్వవద్దని ఆంధ్రప్రదేశ్ లోని విద్యార్థులలోకానికి ముఖ్యమంత్రి శ్రీ కాసుబ్రహ్మానంద రెడ్డి ఇవాళ విజ్ఞప్తి చేశారు.

అంతరకళాశాల సాంస్కృతికోత్సవాలకు ప్రారంభోత్సవం చేస్తూ దౌర్జన్యాలకు దిగమని ప్రతిజ్ఞ చేసినట్లయితే సాంస్కృతిక కార్యకలాపాలను పెంపొందించుకోవడానికి విద్యార్థులకు ధనసహాయం చేయిస్తామని ముఖ్యమంత్రి అన్నారు.

ప్రచేటు లేదా ప్రభుత్వ ఆస్తులపై రాళ్లు వేయడం ధ్వంసం చేయడం కేవలం పిచ్చి చర్యలవల్ల ప్రయోజనం ఏమీ లేదని, సమస్యలను రచ్చకు వుండదని ముఖ్యమంత్రి ఈడ్వవద్దని అన్నారు.

"విద్యార్థుల సమస్యలు అన్నింటినీ విశ్వవిద్యాలయాల ప్రభుత్వాల పరిష్కారానికి వదిలివేయవచ్చు. చదువుకు సంబంధించిన వ్యవహారాలపై విద్యార్థుల పెత్తనం కూడదు. ఆ విషయాన్ని విశ్వవిద్యాలయాల్లోని పెద్దలకు వదలాలి" అని శ్రీ బ్రహ్మానంద రెడ్డి అన్నారు.

రాష్ట్రంలోని నాలుగు విశ్వవిద్యాలయాల విద్యార్థులకు సాంస్కృతిక వేదిక సమిష్టిగా వుండటం అవసరం అనికూడా ముఖ్యమంత్రి చెప్పారు.

ఉత్సవాలకు అధ్యక్షత వహించిన వ్యవసాయ విశ్వవిద్యాలయం ఉపాధ్యక్షుడు శ్రీ ఓ. పుల్లారెడ్డి మాట్లాడుతూ చదవేందుకు సరియైన పుస్తకాలు లేకపోవడం దేశంలో విద్యార్థి అశాంతికి ప్రధాన కారణమని అన్నారు. దిగుమతి నిబంధనలవలన ఎడేశాలనుంచి మంచి పుస్తకాలను సంపాదించడం కష్టంగా వుంటున్నదనీ, సాంస్కృతిక కార్యకలాపాలకు ప్రతి సంవత్సరం తమ విశ్వవిద్యాలయం 30వేల రూపాయలు కేటాయిస్తున్నట్లు తెలియజేశారు.

దహోమీలో తిరుగుబాటు

అధికారం సైన్యంహస్తగతం

కొనూ, డిశంబర్ 17: దహోమీలో లూ ఉదయం, సైన్యం తిరిగుబాటు జరిపి అధికారాన్ని హస్తగతం చేసుకున్నది.

ఉత్తరజిల్లాకు చెందిన ఆర్మీ కమాండర్లు కమాండంట్ కెరెకోక్, కమాండంట్ క్వాడ్‌దేవ్ వాయుకత్వంలో సాయుధ సైనికదళాలు దహోమీ అధ్యక్షుడు జనరల్ క్రిస్టాఫే సాగ్లో నివాసభవనాన్ని చుట్టుముట్టారని తెలియవచ్చింది. పిరంతా యుద్ధసమయంలో ధరించే ఉడుపులో వచ్చారనిగూడా తెలుస్తున్నది.

పశ్చిమాఫ్రికా దేశమైన దహోమీలో గత వారం లోజరిగిన కార్మిక నిరసనలు చెలరేగిన అనంతరం యిప్పుడు సైనిక తిరుగుబాటు చెలరేగింది.

తిరువేంద్రంలో ఆంధ్రప్రదేశ్ గవర్నర్ డిశంబర్ 27 న హైదరాబాద్‌కు రాక

తిరువేంద్రం, డిశంబర్ 17: ఆంధ్రప్రదేశ్ గవర్నర్ శ్రీ పట్టంతానుపిళ్లై, సతీసమేతంగా యీ ఉదయం యిక్కడికి వచ్చారు.

గవర్నర్ దంపతులు, కేరళలో పదిరోజులు గడిపినమీదట డిశంబర్ 27 న హైదరాబాద్‌కు తిరిగి వెళ్తారు.

రాయలసీమ జిల్లాల్లో ముఖ్యమంత్రి పర్యటన

హైదరాబాద్, డిసెంబరు 17 రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ కాసుబ్రహ్మానందరెడ్డి రేపిమ్మట, సీనియర్ సహచర మంత్రి శ్రీ వి. బి. రాజు, సహకారశాఖ మంత్రి శ్రీ విజయభాస్కరరెడ్డి త్వరలోనే రాయలసీమ, శ్రీకాకుళం జిల్లాలలో సుదీర్ఘమైన పర్యటించనున్నారు.

ఈ పర్యటనలో ముఖ్యమంత్రి వెంట శ్రీ విజయ భాస్కరరెడ్డి వుంటారు. రిపబ్లిక్ మంత్రి ఒంటరిగానే పర్యటిస్తారు.

తమ ప్రాంతాలను సందర్శించి పరిస్థితుల తీవ్రతను గమనించవలసిందిగా అనేకమంది శాసనసభ్యులు కోరినందునను, ప్రజలనుండి విన్నపములను పురస్కరించుకొని వీరు ఈ పర్యటనను సంకల్పించారు. ఈ లోగా ప్రభుత్వం ప్రజలకు కొన్ని గోచక్తిని కల్పించే నిమిత్తం సహాయ కార్యక్రమాలను ప్రారంభించడానికి పథకాలు తీసుకొని వున్నారు.

ఆ పోరధ్యాలు నవయి కొరతగడున్న ప్రాంతాలకు గోధుమలు, మైలోమ తక్షణంపంపుతున్నారు. కేంద్రం నుంచి తనంతగా మైలో గోధుమ నిల్వయిలను ఆంధ్రప్రభుత్వంవారు ఆశిస్తున్నారు.

ఎదేల ఢిల్లీ వెళ్లినప్పుడు శ్రీ వి. బి. రాజు కాబినెట్ మంత్రులను సంప్రదించే సందర్భాన కేంద్ర ఆహారమంత్రిత్వశాఖ, కేంద్ర ఆహారమంత్రి శ్రీ జగజీవన్‌రాంలు మరోయాన్ని అర్థించారు.

మంత్రివర్గ నిర్ణయాన్ని పురస్కరించుకొని క్షామప్రాంతాలలో సహాయ కార్యక్రమాల నిమిత్తం ప్రభుత్వంవారు కోట్ల కొలదిరూపాయలు కేటాయించారు. ఇదిగాక వచ్చే, జూన్ నాటికి పూర్తి అయ్యే మైనరు ఇరిగేషన్ పనులను చేపట్టారు.

భాషావివాదాలు నిష్ప్రయోజనం

రాష్ట్రపతి డా॥ జకీర్‌హుసేన్ ప్రకటన

న్యూఢిల్లీ, డిసెంబరు 17: నిష్ప్రయోజనకరమైన భాషా వివాదాలకు స్వస్తిచెప్పి, దేశభాషల అభివృద్ధికిగాను నిర్మాణాత్మకమైన కృషిపై కేంద్రీకరించవలసిందిగా రాష్ట్రపతి డా॥ జకీర్‌హుసేన్ దేశ ప్రజలకు విజ్ఞప్తిచేశారు.

ఇవాళ యిక్కడ ద్వితీయ జాతీయ పుస్తక ప్రదర్శనకు ప్రారంభోత్సవం జరుపుతూ, ఈనాటి ఆధునిక అభ్యుదయ సమాజం అవసరాలను తీర్చేవిధంగా భాషలు వుండాలంటే, తదనుగుణంగా అభాషల అభివృద్ధిని నిర్విరామకృషిద్వారా సాధించవలసి వుంటుందని రాష్ట్రపతి అన్నారు.

డా॥ జకీర్‌హుసేన్ యింకా యిట్లా అన్నారు :

భారతదేశభాషలకు ఉజ్జ్వల భవిష్యత్తు వున్నదని గట్టిగా విశ్వసించేవారిలో నేను ఒకణ్ణి. అనేక సందర్భాలలో యీ భాషలకు సంప్రదాయం, వారసత్వంకూడా ఉజ్జ్వలమే.

మనం గనుక దేశభాషల అభివృద్ధికి కృత నిశ్చయంతో పనిచేస్తే, శాస్త్రీయ, టెక్నాలజికల్ భావాలను అందజేయడానికి తేలికగా అర్హతను సంపాదించుకొనగలవు.

సాంకేతిక గ్రంథాలను తర్జుమా చేయవలసిన అవసరం యీ నాడు ఎంతో వున్నది. అయితే ఉన్న చిక్కల్లా నిపుణ నిపుణులయిన వారు భాషా నిపుణులు కాకపోవడం భాషా నిపుణులకు విషయ పరిజ్ఞానం లేకపోవడమే. ఈ సందిగ్ధ పరిస్థితిని మనం పరిష్కరించుకోవాలి. అందువలన విశ్వవిద్యాలయాలు, తదితర విద్యాసంస్థలు యీ తర్జుమాల విషయానికి అధిక ప్రాముఖ్యం యివ్వవలసివున్నది.'

—:o:—

మైసూర్ హోమ్‌మంత్రి శ్రీ రామారావు రాజీనామా?

బెంగుళూరు, డిశంబర్ 17: మైసూర్ అంతరంగిక శాఖామంత్రి శ్రీ ఎం. వి. రామారావు తమను మంత్రివర్గ బాధ్యతల నుంచి తప్పించవలసినదిగా అభ్యర్థిస్తూ, ముఖ్యమంత్రి శ్రీ వీరేంద్ర పాటిల్‌కు డిశంబర్ 14 న రాజీనామాలేఖ పంపినట్లు విశ్వసనీయమైన వర్గాలద్వారా తెలియవచ్చింది.

అయితే ముఖ్యమంత్రి యీ రాజీనామాను ఆమోదించలేదు.

మధుగిరి గ్రామంలో పోలీసులు అత్యాచారాలు సాగించారన్న ఆరోపణలను పురస్కరించుకొని ఆ సంఘటనలపై న్యాయ విచారణ జరిపించ వచ్చునని శ్రీ రామారావు మాటిచ్చినట్లు గూడ తెలుస్తున్నది.

గ్రామంలో పశ్చాత్తర సంఘటనలు జరుగుతున్నప్పుడు పోలీసులు అక్కడ సంచరించిన అతి వారాలు పోలీసుమంత్రి యితరమంది కళాసంబంధమైన దర్శకుడు-హీరో మెంటల్ ఎక్స్‌పర్ట్—ఉత్తరువు తీసి ఉన్నారు.

చరణ్ సింగ్ రాజీనామా: 'దళ్' తిరస్కృతి

లక్నో, డిశంబరు 17 ఉత్తర ప్రదేశ్‌లో అధికారంలో ఉన్న సంయుక్త విధాయక్‌దళ్ జనరల్ బాడీ, పార్టీ నాయకత్వానికి శ్రీ చరణ్‌సింగ్ సమర్పించిన రాజీనామాను ఏకగ్రీవంగా తిరస్కరించింది.

దళం సమావేశమైన తబువాత శ్రీ చరణ్‌సింగ్, తన రాజీనామాను సమర్పించారు.

తన రాజీనామాకు దారితీసిన కారణాలు తెలుపుతూ తనను ముఖ్యమంత్రి శ్రీ సెంగ్ రు 13మంది సంజాలు చేశారు.

కడపలో భూగర్భ మురుగుపారుదల సౌకర్యాలు: మంచినీటి సరఫరాభివృద్ధి

మున్సిపల్ బడ్జెట్‌లో రు. 2½ లక్షలు కేటాయింపు: వచ్చే ఏడాది మున్సిపాలిటీ శతవార్షికోత్సవాలు

(స్వకీయ విలేఖరి)

కడప, డిశంబర్ 17: కడప పట్టణంలో భూగర్భ మురుగుపారుదల సౌకర్యాలు కల్పించేందుకు, మంచినీటి సరఫరా పనులను అభివృద్ధి పరచేందుకు పురపాలక సంఘం బడ్జెటులో రు 2½ లక్షలు కేటాయించింది.

శనివారం 12వ తేదీన జరిగిన పురపాలక సంఘం సమావేశంలో చేర్మెను శ్రీ జి. రంగారెడ్డి 1968—69 మున్సిపల్ బడ్జెట్‌ను ప్రవేశపెట్టారు. ఇదిమిగులు బడ్జెటు.

పట్టణాలో తగు విధంగా మురుగు కాల్వల పారుదల సౌకర్యాలు లేవు. అందువలన పట్టణం పరిశుభ్రంగా కన్పించటం.

హైదరాబాద్, డిశంబర్ 16: పంజాబ్ సింహం లాలా లజపతిరాయ్ కాంస్యవిగ్రహాన్ని ముల్తాన్‌బజార్ ప్రాంతంలోవున్న లజపతిరాయ్ రోడ్డులో, యూనివర్సిటీ కామర్స్ కాలేజీలో ఆవిష్కరించారు.

వుండడానికి యీమధ్య ఏర్పాటు అయిందనిపించింది.

వచ్చేనెలలో కడప మున్సిపాలిటీ శతవార్షికోత్సవాలు జరిపించేందుకు ఖర్చులు రు 30 వేలు మంజూరు చేస్తూ, యీ శతవార్షికోత్సవాలలోపల మున్సిపల్ స్కూలుకి అన్నెక్సు బిల్డింగు నిర్మించేందుకు సమావేశం తీర్మానించింది.

మున్సిపాలిటీ పరిధిలో ఇప్పటికే ఇరవై ఎకరాల స్థలం సేకరించి పురపాలక సంఘం ఆధ్వర్యంలో ఎలక్ట్రిక్ పవర్ హౌస్‌ను నిర్మించేందుకు సమావేశం తీర్మానించింది.

ఇదిగాక పురపాలక సంఘం ఆధ్వర్యంలో ఒక కాలనీని, మున్సిపల్ సబ్బుపరిధికి రు 76 వేల ఖర్చుతో స్టాలులను పురపాలక సంఘం నిర్మించేటలచింది.

సభ్యులు తమ తమ వార్డులలో వివిధ సౌకర్యాలు కల్పించాలని కోరారు.

కడపపట్టణంలో సమగ్రమైన మురుగు పారుదల సౌకర్యాలు లేవు. అందువలన పట్టణం పరిశుభ్రంగా కన్పించటం.

హైదరాబాద్, డిశంబర్ 16: పంజాబ్ సింహం లాలా లజపతిరాయ్ కాంస్యవిగ్రహాన్ని ముల్తాన్‌బజార్ ప్రాంతంలోవున్న లజపతిరాయ్ రోడ్డులో, యూనివర్సిటీ కామర్స్ కాలేజీలో ఆవిష్కరించారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము
పశువుల వేలము నోటీసు

అనంతపూరు జిల్లా, అనంతపూరు తాలూకా, సిద్ధాంపురం రాటల్—కస్—డయిరీ ఫారమునందు అన్నియు మంచి స్థితిలోనున్న (బఱులు, దూడలు, కోడెదూడలు) మొత్తము 20 పశువులు, యెట్టి నోటీసు నిబంధనలు లేక, తేది 28—12—67 మ॥ 1 గంటకు బహిరంగ వేలములో విక్రయింపబడును. పాటలో పాల్గొనగోరువారు ధరావత్తు క్రింద రు. 100/- చెల్లించవలెను. ఈ డబ్బు విజయము పొందిన పాటదారులకు పాట ముగిసిన వెంటనే వాపసు చేయబడును. ఫారము మూపరింటెండెంటు, యే కారణములను తెలుపకుండా, పై అన్ని పశువుల లేక కొన్ని పశువుల లేక యేదేని వేలమును వాయిదా వేయుటకు, లేక రద్దు చేయుటకు అధికారములు రిజర్వుచేసికొనియున్నారు. విజయము పొందిన పాటదారులు వెంటనే పాట ముగ్ధమును పూర్తిగా చెల్లించి, పశువులను తోలుకొని పోవలెను.

పశువు బరీదుమీద అమ్మకపు పన్ను 3% పంతున అదనంగా వసూలు చేయబడును. జాబితాలో యితర వివరములను మూపరింటెండెంటు, కాటిల్—కస్—డయిరీ ఫారం, సిద్ధాంపురం, వారి ఆఫీసునుండి పొందవలెను.

మూపరింటెండెంటు,
కేటిల్—కస్—డయిరీ ఫారము, సిద్ధాంపురం.
(పయా) బుక్కరాయసముద్రం పోస్టు,
అనంతపూరు జిల్లా.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము
పశుసంపద్ధన శాఖ
టెండరు నోటీసు

ప్రభుత్వపశువులఫారం మూపరింటెండెంటు గార్కి 2000 వేల టన్నుల పచ్చికి (నేంద్ర పిండరగడ్డ) ప్రభుత్వ పశులఫారం ఆవరణలో సప్లయి చేయుటకుగాను 30-12-67 తేదీ సాయంత్రము 3-00 గంటలవరకు సీలుచేయబడిన టెండర్లు మూపరింటెండెంటు ప్రభుత్వ పశువులఫారం మహానందిదారికి అందించబడును. అదే సాయంత్రము 3-00 గంటలకు కమిటీవారిచే టెండర్లు తెరువబడును. టెండర్ల ఫారం 1కి రు. 1-02 పైసలు మూపరింటెండెంటు ఆఫీసువారు చెల్లించిగాని లేదా మనియార్డరుద్వారాగాని పంపించి టెండరు ఫారం మరి ఇతర వివరాలు పొందవచ్చును. టెండరు ఫారములు 30—12—67 తేదీ ఉదయము 10 గంటల వరకు మాత్రము ఇవ్వబడును.

పచ్చిగడ్డి సప్లయిచేయవలసినది ఎస్టిమేటు మొత్తము బరీదుపై 2½% సొమ్మును పంద్వాల్ డిపాజిట్ లేదా "T II Deposits and advances (Deposits not bearing interest) Departmental and Judicial deposits civil Deposits Revenue Deposits Earnest money deposits" అను శీర్షికలు చెల్లించి పొందిన చలానను టెండరుకు జతపరిచి పంపవలయును. చలాను జతపరచని టెండర్లు అచ్చితముగా నిరాకరించబడును.

టెండర్లు పంద్వాల వెబారివారి ఆస్పత్రి వద్ద 30—12—67 తేదీ సాయంత్రము 3-00 గంటలవరకు తీసుకొనబడి అదేదినము పా॥ 4-00 గంటలకు కమిటీవారిచే టెండర్లు లేక వారి విజయిత్రు సమక్షములో తెరువబడును.

షరతులు

1) పచ్చిక 2000 టన్నులు 28 2-68 తేదీలోగా పూర్తిగా సప్లయి చేయవలయును.

2) మహానంది ప్రభుత్వపశువులఫారం ఆవరణలో పచ్చిక బూచి సప్లయి చేయవలయును.

3) విజయము పొందిన టెండరుదారు అగ్రిమెంటు వ్రాసి యిచ్చుటకు ముందు గరవత్తు క్రింద చెల్లించవలసిన మొత్తములో 2½% సొమ్మును చెల్లించవలయును.

4) సప్లయి చేయు గడ్డిలో నేంద్ర మరియు పిండరతప్ప ఇతర పచ్చికము తీసికొనబడదు.

5) పచ్చికను పంద్వాల పారెస్టు రేంజిలో కోయుటకు పంద్వాల జిల్లా ఫారెస్టు వారిద్వారా నుండి పర్మిటు యిపించబడును.

6) ఇతర షరతులు మామూలు:—

వివరములు. 2000 టన్నుల పచ్చిక సప్లయి చేయుట.

ఎస్టిమేటు మొత్తము: రు. 60,000/—
టెండరు డిపాజిటు: రు. 1500/—.

మూపరింటెండెంటు,
గవర్నమెంటు లైవ్‌స్టాక్ ఫారం, మహానంది.

గుంటూరు మునిసిపాలిటీ — టెండరు నోటీసు

1967—68 సంవత్సరమునకు మునిసిపాలిటీలో పనిచేస్తున్న శానిటరీ సర్టిఫికేట్ స్టాఫుకు, శానిటరీ పర్యవేక్షకుడైన వారికి కాకిపేటి, కాకిడిల్లు, రెలుపుడిల్లు, 7 గదుల చేతి పీపులు, జాబితాలోని సరుకు చెల్లుల సరఫరా చేయుటకు సీలువేసిన టెండర్లు తేది 23—12—67 మధ్యాహ్నం 3 గంటల వరకు కోరబడుచున్నవి. టెండర్లు ఆదేరోజు సాయంత్రంగంటలకు బయట్టి, హాజరైన టెండరర్ల లేక వారిచే నియమింపబడిన ఆఫీసరుచేగాని తెరువబడును.

తదితర వివరములు పనిచేయు టెండరు షెడ్యూళ్ళు, 22—12—67 తేదీ వరకు పనివేళలలో సాయంత్రం 3 గంటల వరకు మునిసిపల్ హెల్త్ ఆఫీసరు నుండి పొందవచ్చును.

క్ర. సం	పనుల వివరములు	టెండరు షెడ్యూలు ఖరీదు	టెండరు డిపాజిట్
		రూ. పై.	రూ. పై.
1.	కాకిపేటి	5—50	500—00
2.	కాకిడిల్లు	4—08	400—00
3.	రెలుపు డిల్లు	1—02	100—00
4.	7 గదుల చేతి పీపులు	4—08	400—00
5.	జాబితాలోని—చేసుట (రంపులు)	1—02	75—00
6.	టర్పాయిలిన్		
7.	రెల్లులు	1—02	50—00
8.	బూట్లు		

(సం.) కాకూర్‌లాల్,
సెక్రటరీ.

మద్రాసు మార్కెట్టు

మద్రాసు, డిశంబర్ 16. ఈశాన్య ఋతుపవనాలు, వానితో రావలసిన వర్షాలు ఆలస్యం అయినందువల్ల, గతవారంలో తుఫాను వాటినందువల్ల, అనవ్యంగా పోవు శీతాకాలపు వెరుసెనగ పంటకు నిజంగా పంట పండినంత పద్ధతిగా పరిణమించింది. గతవారంలో కురిసిన వర్షాల మూలంగా శీతాకాలం వెరుసెనగ మద్రాసురాష్ట్రంలో పోసిన తేదీ, సంఖ్యంగా దక్షిణఆర్కాట్ జిల్లా ప్రాంతాలలో బాగా పండే ఎత్తు నిల్వఉంది.

అయితే వాతావరణం మునుపటి మబ్బుగానూ వున్నందు వల్ల మద్రాసు మార్కెట్టు కేంద్ర, రాష్ట్రంలో ఎగుమతి ప్రాంతపు మార్కెట్లు కేంద్ర పేర్కొనగా వస్తువులు బాగా ఎక్కువలు. నిన్న మద్రాసుకు కొత్త సరుకు చేరిందిగాని, అది చెప్పే శెక్కలోదిగాలు. ఎగుమతి మార్కెట్ల స్థితి గూడా ఇదే విధంగా వుంది. తిరువిడ్డా మర్కెట్టుకి 100 బస్తాలు, తిండివనంకు 100 బస్తాలు ఎక్కాయి.

పినట్ల ధరలు వారాంతంలో మద్రాసు మార్కెట్టులో రు. 121 దగ్గరకు వచ్చాయి కిరమాండల్ ధరలు 124 రూపాయలు వచ్చాయి. వారం మొదట్లో "పినట్లు" రు. 123 గాను, కిరమాండల్ రు. 128 గాను వుండింది.

ఎగుమతిప్రాంతం మార్కెట్లలో వారాంతంలో ధరలు 123—124 రూపాయల నడుమ అల్లాడుతూ వచ్చాయి.

వేరుసెనగ నూనె మార్కెట్టు పరిస్థితి గూడా చెప్పుకోవలసినంత బాగు లేదు. కలకత్తా, బేరర్ల మార్కెట్టుకు ఎక్కువలేదు. కొబ్బరినూనె సరుకు ఎత్తిన జడేలేదు. స్థానిక వనస్పతి వారు కొద్ద కొద్దగా మాత్రం సరుకు ఎత్తుతూ వచ్చారు.

నూనె ధర 306 రూపాయలు, 304 రూపాయల నడుమ నిలుగుతూ వచ్చింది.

మద్రాసు మార్కెట్టులో ఇతర సరుకుల ధరలు ఈ విధంగా వున్నాయి.

సెనగలు
(100 కిలోగ్రాములు)

గుంటూరు	160—00
కలకత్తా	స్టాకు లేదు.

సెనగపప్పు
(100 కిలోగ్రాములు)

	190—00

కందులు
(100 కిలోగ్రాములు)

ఇమ్. పి.	130—00
రాజమండ్రి	130—00

కందిపప్పు
(90 కిలోగ్రాములు)

	170 టు 190—00

మినుములు
(100 కిలోగ్రాములు)

నిజమ్—కొత్తవి	120 టు 130—00
జంగమ్	135—00

మినపపప్పు
(90 కిలోగ్రాములు)

	150 టు 170—00

పెసలు
(100 కిలోగ్రాములు)

సరసరాపుపేట—కొత్తవి	130—00

పెసరపప్పు
(90 కిలోగ్రాములు)

	155 టు 160—00

ధనియాలు
(100 కిలోగ్రాములు)

గుంటూరు	170—00
గుంటకల్లు	150—00
కలకత్తా	100 టు 110—00
లాటూరు—కొత్తవి	160 టు 170—00

ఆవాలు
(100 కిలోగ్రాములు)

చిన్నవి	190 టు 215—00

వెల్లుల్లి
(100 కిలోగ్రాములు)

జమ్‌నగర్	
చిన్నవి	80 టు 90—00
పెద్దవి	140—00

మిర్చి
(100 కిలోగ్రాములు)

రామనాథపురం	250—00
పారి	170 టు 175—00
వేలు—కొత్తవి	220 టు 230—00
గుంటూర్—కొత్తవి	200 టు 210—00
వాగపూర్	230 టు 240—00
రాజమండ్రి	180—00

చింతపండు
(100 కిలోగ్రాములు)

పాలది	
మొదటిరకం	450 టు 460—00
రెండవరకం	420—00
కొత్తది	480—00

కుంకుళ్లు
(100 కిలోగ్రాములు)

కొత్తవి	140—00

బెల్లం
(100 కిలోగ్రాములు)

1వ రకం	170 టు 180—00
2వ రకం	145 టు 150—00

నాటుచక్కెర
100 కిలోగ్రాములు 225 టు 230—00

పసుపు
(100 కిలోగ్రాములు)

రేలం	335—00
ఈరోడ్	250 టు 255—00

బొంబాయి

బొంబాయి, డిశంబర్ 16: నేడు బొంబాయి మార్కెట్టులో క్లోజింగ్ ధరలు ఈ విధంగా వున్నాయి:

ఏలక్కి

బెంగాల్‌దేశి	230 టు 255—00

జీలకర్ర

జీరిల్లా	372 టు 442—0
విజయుల్రోజ	463 టు 478—00
మెక్సికో	2750 టు 3400—00
సూడాన్‌విసరేజ	2080 టు 2950—00

నూనె గింజలు:

వాయిదా వ్యాపారం

ఆముదాలు—మార్చి	133—12
అవిసె	145—50
ప్రత్తివిత్తులు—జనవరి	66—3/7

వేరుసెనగ

బోల్డు—రెడి	71—50
నిజమ్	72—50
కోరమాండల్	76—00
క్వారటీ	74—00
నూనె	30—60

అవిసె

చిన్నవి	75—00
పెద్దవి	80—00
నూనె	35—00

ఆముదాలు

మద్రాసు	67—50
బోల్డు	66—50

ఆముదం

మొదటిపట్టు	35—50
కమ్మర్షియల్	32—75

కిరాణా

మెంథాల్	84—00
పొడరపం	7500—00
కర్పూరం	26—50
లవంగాలు	390—00
కొబ్బరినూనె	66—60

మిరియాలు

రెడి	185—00
జనవరి	374—00
మార్చి	385—00

నూళ్లు

నవసరీ కోస్ట్	
మొదట 100—	17—09
120—	13—98
150—	13—23
సెంపరీ 100—	16—80
120—	13—98
150—	13—10

పెండి

రెడి	516—00
జనవరి	518—00

బంగారం

స్టాండర్డ్	158—25

యూనిట్ ట్రస్ట్

బొంబాయి, డిసెంబర్ 16: భారత యూనిట్ ట్రస్ట్ యూనిట్ ఒకటికి కొనుగోలు, అమ్మకపు ధరలు రు. 10—35, రు. 10—00 లుగా ఉంటాయి 18 వ తేదీనకూడా పాతధరలాగే ఉండగలవు.

శ్రీ వీరమామునివర విగ్రహ ప్రతిష్ఠ
విశాఖకు ఆర్చిబిషప్ శ్రీ అరుళప్ప అభ్యర్థన

మద్రాసు, డిసెంబర్ 16 శ్రీ వీరమామునివర్ శతాబ్ది విగ్రహప్రతిష్ఠ పనకు ప్రజలు ఉదారంగా నిధులివ్వాలని మద్రాసు మైలాపూర్ ఆర్చిబిషప్ శ్రీ అరుళప్ప నిన్న తమిళప్రజలను అభ్యర్థించారు.

శ్రీ అరుళప్ప నిన్న పత్రికా ప్రతినిధుల వద్దలో పైన పేర్కొన్నఅభ్యర్థనచేశారు.

మద్రాసులో జరిగే ద్వితీయ అంతర్జాతీయ తమిళ మహాసభ సందర్భంగా స్థాపించనున్న పలువురు తమిళభాషా సేవకులలోపాటు శ్రీ వీరమామునివర్ విగ్రహం స్థాపించబడుతున్నదని ఆయన 17వ శతాబ్దంలో ఇటలీలో జన్మించి, తమిళనాడులో క్రైస్తవ మతప్రచారానికి వచ్చి, 36 సంవత్సరాలు తమిళభాషకు సేవచేసిన గొప్ప పండితులలో ఒక్కరని శ్రీ అరుళప్ప తెలిపారు.

శ్రీ వీరమామునివర్ పేరు జోసెఫ్‌బెస్కీని, బాప్టిజంలో వీరమాటలని అర్థమైన లిటేరియులో కీరమపోమునిని—మామునిని అయినందని ఆయన తెలిపారు.

ఈయన విగ్రహం మద్రాసు మెరీనా బీచిలో పోలీసు రేడియో భవనం ఎదుట ఉన్న ప్రాంతంలో నెలకొల్పబడుతుందని ఆయన తెలిపారు.

"శ్రీ బాపి విగ్రహం స్థాపించాలని నేను కోరగా ముఖ్యమంత్రి, ఆ విగ్రహం క్రైస్తవ పాదరీ అనేప్పటి లోకాక, తమిళులందరూగా స్థాపించ బడాలని సూచించారు. దానికి అయ్యే వ్యయంలో 60 సంతులు క్రైస్తవేతరులవద్దనుంచి రావాలనేమాట ఆయన అన్నారు" అని శ్రీ అరుళప్ప తెలిపారు.

మద్రాసు ప్రభుత్వం లాగే ఆంధ్ర ప్రభుత్వం, ఆంధ్రనాయకులు తెలుగుకు సేవచేసిన విదేశపాదరీల విగ్రహాలు నెలకొల్పడం ఉదాత్తమని ఆయన ఆంధ్రపత్రికాప్రతినిధి అడిగిన ప్రశ్నకు సమాధానంగా అన్నారు.

ఉపాధ్యాయుల పదవీ విరమణ వయస్సు ఉత్తర్వులు
నిలుపుదల చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి

కడప, డిశంబర్ 16: ఉపాధ్యాయులకు ఉద్యోగ విరమణ వయస్సు పెంచుటలో పైన పేర్కొన్న "స్టేట్‌మెంట్" ప్రభుత్వం తన ఉత్తర్వులను నిలుపుదల చేయాలని శాసన మండలిలో టీచర్లు ప్రతినిధి శ్రీవ. నిజయు మాట్లాడారు.

నాకు తమ ప్రకటనలో యిలా పేర్కొన్నారు: "కాటారి కమిషన్ సిఫారసులను, ఉపాధ్యాయుల అభ్యర్థనలను త్రోసిపుచ్చి ఉపాధ్యాయుల పదవీవిరమణ వయస్సును 60 సంవత్సరాలనుండి 55 సంవత్సరాలకు తగ్గిస్తూ, ప్రభుత్వం నిర్ణయం చేసింది. ఇది వరకు టీచర్లకు గల ప్రత్యేక సౌకర్యాన్ని ఒక్క కంపోటుతో ప్రభుత్వం నిరంకుశంగా తొలగించి వేసింది. విద్యారంగం నుండి స్థైతం డబ్బును మింగుల్బుక్ వాలన్న వ్యాపార మనస్తత్వాన్ని ఈవర్యద్వారా ప్రభుత్వం తనంతకు తాను నిరూపించుకున్నది. 1968 జూలైనెల నుంచి నడిపిధుల్లోకి కలసంతంగా నెట బడుచున్న మూడువేల ఉపాధ్యాయుల కుటుంబాల పరిస్థితిని పూహిస్తున్న ఆంధ్రప్రదేశ్ అధ్యాపకలోకం తగిన ఆందోళన కార్యక్రమాన్ని చేపటుటకు ధృఢంగా నిశ్చయించుకున్నది.

జిల్లా విద్యాశాఖాధికారుల ద్వారా యిది వరకే సర్వేను పాటించిన ఉత్తర్వు పొందయున్న టీచర్లను కూడా 30—11—67 లేదికి తొలగించి 1—12—67 తేది రీమ్ ప్లాయిమెంటు పద్ధతిపై స్కూలు సంవత్సరం వరకు తిరిగి నియమిస్తూ ఉత్తర్వు చేయడంతో ఉపాధ్యాయుల్లో ఉగ్రవాం పెల్లుబికింది. పశ్చిమ గోదావరి జిల్లా పాలకొల్లు మునిసిపాలిటీ చెందిన శ్రీలోలేటి సుబ్బారావు, మరి ఎనిమిదిమంది ప్రాథమిక పాఠశాలల హైకోర్టు లో ప్రభుత్వ ఉత్తర్వులను సవాలు చేస్తూ రిట్‌పిటిషన్ దాఖలు చేశారు. రిట్ పిటిషనును విచారించిన హైకోర్టు, ప్రభుత్వ ఉత్తర్వులను నీరికి అమలు జరుపవద్దని స్టే ఆర్డరును ఎంజారు చేశింది. కొద్ది మంది టీచర్లకు మాత్రమే హైకోర్టు స్టే ఆర్డరు లభించినా, విరమణ వయస్సును లగ్గిస్తూ ప్రభుత్వం యిచ్చిన ఉత్తర్వుల ప్రతి పదకస్థైనదే హైకోర్టు స్టే ఎంజారు చేసింది. అందువల్ల ప్రభుత్వం తాను జారీచేసిన ఈ ఉత్తర్వులను హైకోర్టు తుది తీర్పు వచ్చే వరకు యేటీ ఉపయోగించినా అమలు జరుపకుండా ఆపుదల చేస్తూ ఆర్డర్సు పంపించడం కనీస ధర్మం. కాని ప్రభుత్వం నేటికీ అవని చేయ్య లేదు.

మొదటిగ్రేడు హిందీ పండితులను రివర్టు చేయాలని విద్యాశాఖ డైరెక్టరుగారు ఆర్డరు చేసినపుడు ఒక హిందీపండితుడు హైకోర్టులో రిట్‌చేసి స్టే ఉత్తర్వు పొందినపుడు, దానికి అనుగుణంగా డైరెక్టరు మొత్తంతన ఉత్తర్వులనే నిలుపుదల చేస్తూ ఆర్డరు పంపించిన సంఘటన కొన్ని వెలలక్రిందటే జరిగింది.

వ్యయసంకోచాలను గౌరవించవలసిన సత్యాన్ని ప్రదాయాన్ని యిప్పుడు కూడా పాటించి ఉపాధ్యాయుల ఉద్యోగ విరమణ వయస్సు తగ్గించి పుస్తే హైకోర్టు తుదితీర్పు వచ్చే వరకు ప్రభుత్వం తన ఉత్తర్వులను నిలుపుదల చేస్తూ, యుధిష్ఠిరుని కొనసాగించవలసి అన్న నీతిని కొనసాగించవలసి అన్న ఉపదేశాన్ని పాటించి ఉపాధ్యాయులకు న్యాయం చేయవలసిందిగా ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయుల సంఘం తరఫున నేను ప్రభుత్వాన్ని కోరుతున్నాను." అని శ్రీ వి. నిజయు చెప్పారు.

దాల్మియానగర్ మూర్ ఫాక్టరీని మూసివేసిన సందర్భంలో కార్మికమంత్రి శ్రీ బస్వన్ సింగ్ రాజీనామా ఇచ్చినట్లు ముఖ్యమంత్రి తెలియజేశారు. విడుదలను మరల తెరిపించే విషయమై లోహతాస్ ఇండస్ట్రీస్ యాజమాన్యముతో మాట్లాడేందుకు లేపు బయలు దేరి ఢిల్లీ వెడుతున్నట్లు కూడా ఆయన చెప్పారు

బీహారులో ఫ్రంట్ ప్రభుత్వం భద్రం
ముఖ్యమంత్రి ప్రకటన

పాట్నా, డిసెంబరు 16: ప్రజా సోషలిస్టుపార్టీకి చెందిన కార్మిక మంత్రి శ్రీ బస్వన్‌సింగ్ రాజీనామా ఇచ్చారు ఫలితంగా యునైటెడ్ ఫ్రంట్ మంత్రి వర్గానికి ప్రమాదమేమీ మాత్రం లేదని బీహారు ముఖ్యమంత్రి శ్రీ మహామాయా ప్రసాద్ సిన్హా రాత్రి ఇక్కడ చెప్పారు.

తమ నివాసంలో జరిగిన పత్రికా ప్రతినిధుల సమావేశంలో మా ట్లాడు తూ కార్మికశాఖ మంత్రి పి. సమస్వైన రాజీనామా ఇచ్చారో ఆ సమస్యను పరిశీలించి పరిష్కరించ మన్నట్లు శ్రీ సిన్హా చెప్పారు.

పి. ఎస్. పి. మంత్రులు శ్రీ హరిబుల్ల మహతాబ్, శ్రీ రామానందింగ్, శ్రీ రాం సరేష్ సింగ్‌లు కూడా రాజీనామా చేశారా అని అడుగగా "ఆ విషయం తు దా రాలేదని" శ్రీ సిన్హా అన్నారు.

సంపూర్ణమైన పారిజన్ మంత్రివర్గానికి ఆనకాశమిచ్చే నిమిత్తం ఎస్. ఎస్. పి. కి చెందిన ఉపముఖ్యమంత్రి శ్రీ కర్పూరి ఠాకూర్ కూడా రాజీనామా ఇచ్చారా అనగా "అది నిజంకాదని" శ్రీ సిన్హా చెప్పారు.

క్రీడారంగం:
రైల్వేబోర్డుపై దక్షిణరైల్వే గెలుపు: అంతర రైల్వే హాకీ

మద్రాసు, డిశంబరు 17: అఖిలభారత అంతర రైల్వే హాకీ చాంపియన్‌షిప్ పోటీలలో సదరన్ రైల్వే, రైల్వేబోర్డు జట్టుకు 4—0 గోలులతో సునాయాసంగా నడించింది. పెరంబూరు ఐసిఎఫ్ గ్రౌండ్ కడ్డ ఫ్యాక్టరీ జనరల్ మేనేజర్ శ్రీ జి. పైదరీ లీగ పోటీలకు నిన్న సాయంత్రం ఎగ్మూర్ స్టేడియమ్‌వద్ద ప్రారంభోత్సవం చేశారు.

ఈ పోటీ మొత్తం మీద విపరీతంఆటగా కనిపించింది. ఎంతసేపూ రైల్వే ఆటగాండ్రు ఎదురి గోలుమీద దాడిసాగిస్తూనే వచ్చారు. బోర్డు ఆటగాండ్లు గిరిదాట రైల్వేవారు కోర్టులో ఎపుసక్రమంగా ప్రవేశించట జరిగింది.

ఆట ప్రారంభమైన అరుదవ నిముషంలో రైల్వే ఆట్టు కెప్టెన్ రెడ్‌బోస్ బ్యాక్‌బడి యిచ్చిన పాస్ అందుకుని మొదట గోలుచేశాడు. కోర్టుకు సమీపం వక్కనాటుగా కొట్టిన సంతిటపిసూ గోలుకావటం ప్రేక్షకులకు హర్షాతిరేకాలు కలిగించింది.

బోర్డుజట్టు, సదరన్ రైల్వేలపై దాడి చేసిన సందర్భాలు కొన్నితక్కువ ఒక పెనాల్టీ కార్నర్‌లో గోలుకిపరు జియామొయిద్దీన్, బోర్డు వారి దెబ్బను చక్కగా కాచారు. తక్కిన గోలు లుకార్, నవీలు భర్తీ చేశారు.

జట్టు: దక్షిణరైల్వే:— జియామొయిద్దీన్, గ్యార్, కాయస్, ఆడియుద్దీన్, వి. జనన్, కదవేశన్, ఫిల్డ్, కార్‌హాన్ జనన్, రోజరియా.

రైల్వేబోర్డు:— అల్రిలపూజ, మన్ హోత్ర, సంజీవాల్, బిరి, బక్షి, బాయి, తనేజ, రామ్‌పరన్, బక్షిరజెందర్.

—:o:—

నెల్లూరులో అరెస్టులు

నెల్లూరు, డిశంబర్ 17: ఇటీవల ఒకటి, రెండు రోజులుగా ఒక స్థానిక సినిమా థియేటరువద్ద జరుగుతూవచ్చినగలాటా సందర్భంగాపోలీసులు నిన్న కొందరిని కస్టడీలోకిలోనికొన్నారు. వారిలో థియేటరు యజమాని కూడా వున్నారు.

ఒక విద్యార్థిపై యీ థియేటరువద్ద దౌర్జన్యం జరిగినట్లు, దానితో యీ గంధగోళాలు ఆరంభమైనట్లు చెప్పబడుచున్నది.

పరిస్థితి ఉద్రిక్తంగా వున్నందున థియేటర్‌వద్ద సాయుధ రిజర్వుపోలీసులు కాపలా వున్నారు.

నిన్న 4 మంది విద్యార్థులు కాలేజీలకు గైర్హాజరైనారు. ఈ యజమాని క్షమాపణ యివ్వాలని వారు కోరారు.

ఈ సంఘటనపట్ల గూడూరు, కావలి విద్యార్థులు కూడా ఆందోళనను చేపట్టారు.

కడపజిల్లాలో బియ్యం సేకరణ

కడప, డిశంబర్ 16: కడప జిల్లాలో సంక్రాంతి నాటికి 4600 టన్నుల బియ్యం సేకరించబడుతుందని అశోక్ బ్యాంకరని జిల్లా కలెక్టరు యిటీవల చెప్పారు.

హిగిన్‌బాదమ్స్ పుస్తక ప్రదర్శన

తిరుపతి, డిసెంబర్ 14. వెంకటేశ్వర విశ్వవిద్యాలయం లైబ్రరీ భవనంలో హిగిన్ బాదమ్స్ వారి పుస్తక ప్రదర్శనకు విశ్వవిద్యాలయం ఉపాధ్యక్షులు శ్రీ వి. ". వాసుదేవరావు నిన్న ఉదయం ప్రారంభోత్సవం చేశారు.

విద్యార్థుల ప్రయోజనాన్ని దృష్టిలో పుంచుకుని హిగిన్‌బాదమ్, ప్రతి విశ్వవిద్యాలయంలో ఇట్టి ప్రదర్శనలు నిర్వహించి విద్యార్థులకు అవసరమైన పుస్తకాలను అందిస్తున్నందుకు శ్రీవాసుదేవరావు తమ హర్షం వెలిబుచ్చారు. విద్యార్థులు ఉపాధ్యాయులు దీనిని బాగా ఉపయోగించుకోవాలని కోరారు. ఆయనానివర్సిటీ కళాశాల ప్రిన్సిపాల్ అధ్యక్షత వహించారు. శ్రీ వి. కృష్ణమూర్తి స్వాగత మిచ్చారు. శ్రీఅప్పారావు దురైన వందన సమర్పణ చేశారు. (స్వ. వి.)

జాతీయ క్రీడోత్సవంలో రెండు కొత్త ప్రమాణాలు

హైదరాబాద్, డిశంబర్ 17: నిన్న ఇక్కడ ప్రారంభమైన రెండురోజుల ఆరవ జాతీయ క్రీడాకారుల సమావేశంలో భారతీయ క్రీడానిపుణుడు శ్రీ ప్రవీణ్ కుమార్ జవాన్ని దూ ఆకర్షించాడు. ఈ సమావేశం లాల్‌బహదూర్ స్టేడియంలో ప్రారంభమైంది.

డిస్కస్‌ని నివరడంతో ప్రవీణ్ కుమార్ నిన్న జాతీయప్రమాణాన్ని అతిక్రమించాడు. ఈయన్ను పంజాబ్ "లిటిల్ జయంట్" అంటారు. ఈయన డిస్కస్‌ను 52.05 మీటర్లదూరం విసిరాడు. ఇదివరకు జాతీయ ప్రమాణం 50.94 మీటర్లు. ఇదివరకు రికార్డు 50.70 మీటర్లు.

మెక్సికోలో జరుగనున్న ప్రపంచ క్రీడోత్సవంలో ప్రవీణ్ కుమార్‌పైన భారతదేశం చాల ఆశలు పెట్టుకుంది. ఈయనకు ప్రపంచంలో ఎదురలేకే వాలాపేరుంది.

రూచీనంద్‌చే లాంగ్ జంప్ రికార్డు అతిక్రమణ

మరొక అద్భుత విషయం రైల్వేజట్టు తాలూకు రూచీనంద్ లాంగ్‌జంప్ ఫీటు. ఈమె స్ట్రీల లాంగ్‌జంప్ పోటీలో 5.38 మీటర్లు దూకి కొత్త జాతీయ రికార్డు స్థాపించింది. ఇదివరకటి జాతీయ రికార్డు 5.17 మీటర్లు. ఇదిని రోశమ్మ స్థాపించింది.

వంద మీటర్ల పరుగు పోటీలో రైల్వేజట్టు తాలూకు రాజశేఖర్ 10.7 సెకండ్లలో పరుగు తీసి ప్రథమ స్థానం ఆక్రమించాడు. కెప్టెన్ పాపారావ్ (మైసూరు) 10.8 సెకండ్లు తాని, రాజశేఖర్ అంథోనీ (ఎస్సెస్ (బిహార్) స్థాపించిన పాత ప్రమాణం (10.5 సెకండ్లు) అతిక్రమించ లేక పోయాడు.

నెహ్రూ మెమోరియల్ చెడుగుడు పోటీలు: నాగలాపురం

నాగిలాపురం, డిశంబరు 16: 1968 జనవరి 24, 25, 26 తేదీలలో నాగిలాపురంలో బహిరంగ చెడుగుడు పోటీలు నిర్వహించబడ్డ స్థానిక నెహ్రూ స్మారక యువజనసంఘం వారు ఏర్పాటుచేశారు. ప్రవేశ పత్రాలు జనవరి 18 లోగా చేరాలనీ, అంతర వివరాలు కె. శంకర్, కార్యదర్శి, నెహ్రూ స్మారక యువజనసంఘం, నాగలాపురం, చిత్తూరుజిల్లా (ఎ. ., తిరుపతికు వ్రాయవలసివుంటుందనీ శ్రీ శంకర్ వ్రాస్తున్నారు.

ఈ సంఘం డిశంబర్ 10 న సమావేశమై నప్పుడు నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నది. అధ్యక్షులు శ్రీ టి. రామచంద్రరెడ్డి, ఉపాధ్యక్షులు శ్రీ జి. ఆర్. మనోహర్, కార్యదర్శి శ్రీ కె. శంకర్, సహాయ కార్యదర్శి శ్రీ టి. కాళప్పరెడ్డి, కోశాధికారి శ్రీ టి. జయరామరాజు.

ఈస్ట్ బెంగాల్‌కు రోవర్స్ కప్పు

బొంబాయి, డిసెంబర్ 17: రోవర్స్ కప్ ఫుట్‌బాల్ పోటీలో నిన్న మళ్ళీ జరిగిన ఫైనల్స్ ఆటలో తమ్ బెంగాల్ క్లబ్బు మోహన్‌బాగన్‌ను 2—0 గోలుతో ఓడించి రోవర్స్‌కప్పును సంపాదించింది.

మూడు బెంగాల్ క్లబ్బు జట్టు ఆట పూర్వార్థంలో ఒక గోలు. పశ్చిమార్థంలో మరొక గోలు చేసింది. మోహన్‌బాగన్ చాల తీవ్రంగానే పోరాడింది కాని, ప్రయోజనం లేకపోయింది.

ఈ సంవత్సరం 950 వేల టన్నుల ఆహారధాన్యాలఉత్పత్తి
ప్రభుత్వం అంచనా

న్యూఢిల్లీ, డిశంబర్ 12: ఈ సంవత్సరం ఆహారధాన్యాలఉత్పత్తిని 920—950 వేల టన్నులమధ్య ఉండవచ్చునని ప్రభుత్వం అందనావేసినట్లు ఆహార వ్యవసాయమంత్రి శ్రీ జగ్‌జీవన్‌రామ్ నేడు లోక్‌సభలో స్పష్టం చేశారు.

అక్టోబర్, నవంబర్ మాసాల్లో కొన్ని ప్రాంతాల్లో తగినంతవర్షం పడకపోయినప్పటికీ యిటీవల ఉత్తరదేశంలోని కొన్నిప్రాంతాల్లో మంచివర్షాలు పడి ఆ నష్టాన్ని భర్తీచేశాయని ఆహారమంత్రి చెప్పారు. ఈవర్షాలవల్ల ఉత్తరాదిలో కొన్నిచోట్ల రాబోయే పుష్కలంగా పండేందన్నారు.

శ్రీ ఇంద్రజిత్‌గుప్తా ప్రశ్నకు సమాధానమిస్తూ శ్రీ జగజీవన్‌రామ్ పైవిధంగా చెప్పారు.

డెన్మార్క్‌లో ఎన్నికలు
ప్రభుత్వ ఓటమి ఫలితం

కోపెన్‌హాగన్, డిశంబర్ 16: డెన్మార్కులో జనవరి 23 వ తేదీన్లేటస్ ఎన్నికలు జరుగనున్నట్లు అధికారికంగా రాత్రి ఒక ప్రకటన జరిగింది.

డెన్మార్కులో మామూలుగా నాలుగు సంవత్సరాలకు ఒకసారి ఎన్నికలు నిర్వహించబడతాయి. వచ్చే ఎన్నికలు 1970లో జరుగవలసి ఉన్నాయి.

అయితే యిప్పుడు అధికారంలో ఉన్న సోషల్ డెమాక్రటిక్ పార్టీ మైనారిటీ ప్రభుత్వం, వేతనాలు పన్నుల బిల్లులపై ఓడిపోవటం జరిగింది. గత మాసం క్రోన్ విలువ తగ్గించిన కారణంగా వీర్పడిన ఫలితా

భాషా సమస్యతో జనాన్ని విడదీయవద్దు: సమైక్యతను కాపాడాలని చవాన్ విజ్ఞప్తి

అధికారభాషల బిల్లు తృతీయ పఠనంపై చర్చకు సమాధానం:

'68 అక్టోబరునుంచి ప్రాంతీయభాషల్లో యు.పి.ఎస్.సి. పరీక్షలు

న్యూఢిల్లీ, డిసెంబర్ 16: అధికార భాషల బిల్లు మూడవ పఠనముపై జరిగిన చర్చకు సమాధానమిస్తూ, సభ్యులు భాషా సమస్యపై వివాదాలను విస్మరించి దేశ సమైక్యతకు కృషి సేయాలని హోం వ్యవహారాల మంత్రి శ్రీ వై. బి. చవాన్ నేడు లోక్‌సభలో విజ్ఞప్తి చేశారు.

భాష ప్రజలను సమైక్యపరచే సాధనమే మాత్రమేనని, ప్రజలను విడదీయకుండా వుండాలని ఆయన అన్నారు. బిల్లును ఆమోదించి వోటింగ్‌కు పెట్టడానికి ముందు జనసంఘ్ సభ్యులు కోపంతో సభనుండి నిష్క్రమించారు. ఆ వెంటనే సంయుక్త సోషలిస్టు పార్టీ సభ్యులు బిల్లుకు తమ వ్యతిరేకతను తెలిపి వినాదాలు చేస్తూ సభనుండి నిష్క్రమించారు.

బిల్లుపై వోటింగ్ జరిగిన తరువాత, తీర్మానమును చర్చకు తీసుకున్నప్పుడు డి. ఎం. కె. సభ్యులు అది చివరక్షణంలో కూడా పట్టిదటంటూ సభనుండి నిష్క్రమించారు. మద్రాసు రాష్ట్రానికి చెందిన అధికార కమ్యూనిస్టు సభ్యులు, ఒక స్వతంత్ర సభ్యుడుకూడా సభనుండి నిష్క్రమించారు.

ఒకదశలో దేశీయాంగమంత్రి శ్రీ చవాన్ విజ్ఞప్తులను బంధపరచేందుకు ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ జోక్యం కల్పించుకోవలసి వచ్చింది. దక్షిణాది వారి అపోహలు పోగొట్టేందుకు. హిందీవాదులను సంతృప్తి పరచేందుకు శ్రీ చవాన్ ప్రయత్నించారు.

యూనియన్ పబ్లిక్‌సర్వీస్ కమీషన్ పరీక్షలకు ప్రాంతీయభాషలను ఉపయోగించే సౌకర్యం 1968 అక్టోబర్‌లో ప్రారంభమవుతుందని, అనంతరం ఒక సంవత్సరంలోగా పూర్తవుతుందని ఆయన ప్రకటించారు.

అధికారభాషల బిల్లుకు 200 సవరణలు ప్రతిపాదించబడినవి. వీటిలో ప్రభుత్వానికి ఆమోదయోగ్యమైన 5 సవరణలను లోక్‌సభ ఆమోదించింది. ఈ 5 సవరణలను కాంగ్రెసు సభ్యులు శ్రీమతి సుచేతా కృపలాని తదితరులు ప్రతిపాదించారు.

భాషా విధానానికి సంబంధించిన తీర్మానమును చర్చకు తీసుకున్నప్పుడు డి. ఎం. కె. నాయకుడు శ్రీ అన్నాదురై మాట్లాడుతూ, యీ తీర్మానం దక్షిణాది ప్రజలకు విపత్తు చూపుతుందన్నారు. ఈ తీర్మానం ప్రకారం కేంద్రప్రభుత్వ శాఖలలో ఉద్యోగాలలో చేరేందుకు దక్షిణాది ప్రజలు తమ ప్రాంతీయభాషకాని భాషకు రెండవ భాషగా నేర్చుకోవలసి వుంటుందని, హిందీ మాట్లాడే వారు యిలా నేర్చుకోవలసిన అవసరముండదని ఆయన అన్నారు.

ఈ పరిస్థితి సరిచేసేందుకుగాను వోటును యిచ్చివున్న సవరణను పరిశీలించడానికి వీలుగా తీర్మానంపై వోటింగ్‌ను సోమవారం నాటికి వాయిదావేయాలని శ్రీ అన్నాదురై, అతివాద కమ్యూనిస్టు నాయకుడు శ్రీ పి. రామమూర్తి సూచించారు. ఇందుకు దేశీయాంగమంత్రి శ్రీ చవాన్ సుముఖత చూపలేదు. అప్పుడు మద్రాసు రాష్ట్రానికి చెందిన డి. ఎం. కె., అతివాద కమ్యూనిస్టు సభ్యులు, స్వతంత్రసభ్యుడు శ్రీ క్వేనియర్ సభనుండి నిష్క్రమించారు.

ఈ తీర్మానానికి శ్రీ తిరుమలరావు ప్రతిపాదించిన సవరణను ప్రభుత్వము అంగీకరించడానికిగల కారణాలను శ్రీ చవాన్ వివరించారు.

కేంద్రప్రభుత్వ శాఖలలో ఉద్యోగాలకు వచ్చే అభ్యర్థులపై వడిభారం విషయంలో ఒకవిధమైన అసమానతను యీ సవరణ సృష్టిస్తుందనే వాదమును తాము గమనించామని, అయితే యు. పి. ఎస్. సి. పరీక్షలు ప్రాంతీయ భాషలలో వ్రాయవచ్చునని తీర్మానం చెబుతున్నది గనుక ఆ పరీక్షలకు కూర్చునేఅభ్యర్థులపై భారం తగ్గుతుందని, ఇందువల్ల హిందీ భాషేతర ప్రాంతాల అభ్యర్థులపై కనీస భారమే పడుతుందని శ్రీ చవాన్ చెప్పారు.

అధికార వ్యవహారాలకు హిందీతోపాటు ఇంగ్లీషుకూడా వుండవలసి వుంటుందన్న వాదాన్ని ఆయన అంగీకరించారు. హిందీ లేదా ఇంగ్లీషు పరిజ్ఞానము విధిగా వుండితీరాలనడమును కొందరు ప్రజలు వ్యతిరేకిస్తున్నారో తమకు అర్థమవ్వడము లేదన్నారు.

త్రిభాషా సూత్రమును హిందీరాష్ట్రాలు అమలుపరుపుతాయా అన్న విషయమై సభ్యులు వెల్లడించిన అనుమానాలను ప్రస్తావించి, హిందీ మాతృభాషగా గలవారందరికి యిది నైతికంగా ఒక సవాల్ అని శ్రీ చవాన్ అన్నారు. హిందీ రాష్ట్రాల వారు త్రిభాషా సూత్రమును నీతాయితీగా అమలు జరుపవలసి వుంటుందన్నారు. త్రిభాషా సూత్రము అమలు జరుపబడలేదని ఆవరణలో తేలితే. అంతా కూర్చొని దానిని గురించి ఆలోచించవలసి వుంటుందన్నారు.

తీర్మానంలో చేర్చబడిన సవరణలను వివరించి, ప్రస్తుత పరిస్థితికి యీ తీర్మానము ఒక్కటే సమాధానమని శ్రీ చవాన్ అన్నారు.

అధికార బాషల సవరణ బిల్లు

కాంగ్రెసు పార్లమెంటరీ పార్టీసభ్యుల హర్షం

న్యూఢిల్లీ, డిసెంబర్ 16: లోక్‌సభ ఆమోదించిన అధికారభాషల సవరణ బిల్లుపట్ల కాంగ్రెసు పార్లమెంటరీపార్టీ సభ్యులు 12 మంది తమ హర్షాన్ని వెల్లడించారు.

ఈ బిల్లువల్ల "మరణశిక్ష" నుండి హిందీని రక్షించడం జరిగిందని, హిందీని బలవంతచేయరు హిందీ ప్రాంతాలవారు నిర్మాణాత్మకమైన సుప్రయత్నంతో కృషి చేయటం వల్ల మాత్రమే హిందీ నాయకమైన స్థానానికి వస్తుందని వారుతమ సమస్త ప్రకటనలో పేర్కొన్నారు.

(శ్రీయుతులు సుచేతాకృపలానీ, తారకేశ్వరి సిన్హా, డాక్టర్ సుశీలానయ్యర్, శ్రీయుతులు వాల్మీకి రౌదారి, తులసీదాస్ దాసర్, తిరుమల రావు, వి. సి. శర్మ, ఎం. ప్రసాద్, తులసీదాస్ జాదవ్, అమృత్ నవాత, ప్రేంచందగార్లు ఈ ప్రకటన జారీచేశారు.

హిందీలో లారీ నంబర్ ప్లేట్: డ్రైవర్‌కు జరిమానా

కలకత్తా, డిసెంబర్ 16: లారీ నంబర్ ప్లేట్‌ను హిందీలోవుంచి నోటారు వాహనాల చట్టమును ఉల్లంఘించినందుకు ఆ లారీ డ్రైవరుకు రు. 20 జరిమానా విధిస్తూ స్థానిక ప్రెసిడెన్సీ మేజిస్ట్రేటు నేడు తీర్పు యిచ్చారు.

ప్రస్తుత చట్టం ప్రకారము నంబరు ప్లేట్ ఇంగ్లీషులో వుండాలి. లారీ డ్రైవరు జరిమానా చెల్లించాడు.

పైబిసైట్ ఫ్రంట్ 'కొత్త ఆలోచన'

అఫ్జల్ బేగ్ ప్రకటన

శ్రీనగర్, డిసెంబర్ 15. భారతపాకిస్తాన్‌లమధ్య సమావేశం ఇదివరకు ఎంచేసేందుకు తప్పనిసరి అనుకూలమైన నిర్మాణాత్మకమైన ఆలోచన చేస్తున్నదని కాశ్మీరు పైబిసైట్ ఫ్రంట్ నాయకుడు శ్రీ మీర్జా అఫ్జల్ బేగ్ నిన్నటి యిక్కడ తెలియజేశారు.

1965 నాటి సంఘర్షణ సందర్భంలో రెండు దేశాలమధ్య ఉద్రిక్తత కొనసాగకుండా నివారించడమే యీ కొత్త ఆలోచన లక్ష్యం అని ఆయన అన్నారు. ఇటువంటి సంఘర్షణే పునరావృత్తమైతే, సుత్తం ఉపఖండమేగాక, కాశ్మీరు ప్రజలు కూడా అనుమానాస్పదంగా వుండగలరని ఆయన అన్నారు.

కాశ్మీరుతో సహా ఉభయ దేశాల వివాదాస్పదమైన సంప్రతిపాదనలు పరిష్కరించుకొనవచ్చునని ఆయనయిక్కడ ఒక సమావేశంలో మాట్లాడుతూ పేర్కొన్నారు.

దుర్గాపూర్ ఉక్కు కర్మాగారం నిర్వహణ వ్యవహారం

త్వరలో బ్రిటిష్ నిపుణులచే పరిశీలన

న్యూఢిల్లీ, డిసెంబర్ 17: దుర్గాపూర్ ఉక్కు ఫ్యాక్టరీ నిర్వహణకు సంబంధించిన వివిధ అంశాలను పరిశీలించేందుకు జనవరిలో బ్రిటిష్ నిపుణుల బృందం ఒకటి దుర్గాపూర్‌ను సందర్శించనున్నదని బ్రిటిష్ వలసల అభివృద్ధి వ్యవహారాలమంత్రి శ్రీ రెగ్ ప్రెస్టన్ నిన్న యిక్కడ ఒక పత్రికా గోష్ఠిలో వెల్లడించారు.

ఈ కర్మాగారం నిర్వహణకు అవసరమైన సాంకేతిక సహాయం కొన గ్రహించేందుకు యీ నిపుణుల బృందం సిఫార్సులు చేస్తుందని ఆయన అన్నారు.

కేంద్ర ఉక్కు, గనులమంత్రి డా. ఎం. చెన్నారెడ్డితో తాను చర్చలు జరిపిన సందర్భంలో యీ బృందం దుర్గాపూర్ సందర్శనకు అవసరమైన ఏర్పాట్లు జరుగుతున్నట్లు తాను ఆయనకు తెలియజేశానని బ్రిటిష్ మంత్రి అన్నారు. గత అక్టోబరులో డా॥ చెన్నారెడ్డి లండన్‌లో పర్యటించినప్పుడుకూడా యీ విషయమై సమాలోచనలు జరిగాయని ఆయన అన్నారు

ఒక ప్రశ్నకు సమాధానం చెబుతూ పౌండు విలువ తగ్గింపు పరిణామం భారత్ వంటి దేశాలకు బ్రిటిష్ సహాయానికి ఎటువంటి విఘాతము కలుగలేదని శ్రీ ప్రెస్టన్ అన్నారు.

ఆయన ఇంకా యిట్లా అన్నారు బ్రిటన్‌కు కొన్ని చిక్కులున్నా, ప్రపంచ ఆర్థిక సహకారం విషయంలో బ్రిటన్ నిర్వహించవలసిన పాత్ర వున్నది. ఆ పాత్రను బ్రిటన్ నిర్వహించాలి. ఇతర దేశాలు ఆర్థికంగా అభివృద్ధి చెందితే, అది బ్రిటన్‌కు కూడా లాభకరమే. అప్పుడు బ్రిటన్ తన ఎగుమతులను ఎక్కువ చేసుకోవచ్చు.

అంతర్జాతీయ అభివృద్ధి సంస్థకు సంపన్న దేశాలు అధిక నిధులకు చేకూర్చాలని బ్రిటన్ భావిస్తున్నది. ఇదితక్షణావసరం కూడ.

భారత దేశానికి బ్రిటన్ యీనాడిస్తున్న అభివృద్ధి సహాయం మూడేళ్ళక్రితం పరిస్థితితో పోలిస్తే, 50 శాతం పెరిగింది. ఈ విషయంలో బ్రిటన్ సంపన్న దేశాలన్నింటికీ ఆదర్శప్రాయంగా వర్తిస్తోంది."

ఫిబ్రవరిలో న్యూఢిల్లీలో జరిగే సమిష్ట వాణిజ్యం, అభివృద్ధి మహాసభకు హాజరయ్యే బ్రిటిష్ ప్రతినిధివర్గానికి బ్రిటిష్ వాణిజ్య మండలి అధ్యక్షుడు నాయకత్వం వహిస్తారని శ్రీ ప్రెస్టన్ అన్నారు.

తాను న్యూఢిల్లీలో ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీని, ఉపప్రధాని శ్రీ మొరార్జీ దేసాయ్, యితర కేంద్ర మంత్రులతోనూ చర్చలు జరిపానని, పశ్చిమబెంగాల్, పంజాబ్ ముఖ్యమంత్రులతో కూడా సమాలోచనలు జరిపానని, ఈ చర్చలు అన్నీ చాల సుహృద్భావ పూర్వకంగాను, ప్రయోజనకరంగాను వున్నాయని ఆయన అన్నారు. తమ పార్టీకి బాగా దేశంలోని విద్యావంతులనూ, కర్మాగారాలనూ, గ్రామాలను సందర్శించామని, అక్కడ జరుగుతున్న అభివృద్ధిపట్ల తాము ముగ్ధులమైనామని ఆయన అన్నారు.

ప్రతిష్టంభనకు పరిష్కార మార్గం

ఢిల్లీ చర్చలపై బెంగాల్ ముఖ్యమంత్రికి నివేదన

కలకత్తా, డిసెంబరు 17: ముఖ్యమంత్రి శ్రీ పి. సి. ఘోష్ ప్రధాన కార్యదర్శి శ్రీ ఎం. ఎం. దాసుతో నిన్న చాలాసేపు చర్చలు జరిపారు. శ్రీ దాసు ఢిల్లీలో చర్చలు ముగించుకుని నిన్ననే తిరిగి వచ్చారు.

గతనెల 29 న శాసనసభ సభాపతి ఇచ్చిన తీర్పు ఫలితంగా ఏర్పడిన పరిస్థితిని పరిష్కరించడానికి తగు మార్గాలు ఆలోచించే నిమిత్తం శ్రీదాసు ఢిల్లీలో చర్చలు జరిపారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల అధికారులు ఆ చర్చలలో పాల్గొన్నారు. ఆ చర్చలపై ఒక పూర్తి నివేదికను శ్రీ దాసు విన్న ముఖ్యమంత్రికి సమర్పించినట్లు అధికార ప్రతినిధి ఒకరు తెలిపారు.

"ఏదో ఒక పరిష్కారం రూపొందింది. ఇప్పుడిక నిర్ణయం చేయవలసింది ఉన్నతాధికారులు" అని ఆయన చెప్పారు.

గవర్నరు శ్రీ ధర్మవీర నేడు కలకత్తాకు తిరిగివస్తున్నారు.

న్యూఢిల్లీ, డిసెంబరు 16: దేశంలో అత్యవసర పరిస్థితిని ఎత్తివేసే విషయమై ప్రభుత్వం ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ వున్నదని లోక్‌సభలో ముఖ్యమంత్రి శ్రీ వై. బి. చవాన్ నిన్న రాజ్యసభలో శ్రీ నిరేన్ ఘోష్ ప్రశ్నకు సమాధానంగా చెప్పారు.

ఏ. ఐ. సి. సి. వార్షికసభ

జనవరి 2 వ వారంలో ఢిల్లీలో జరిగే సూచన

న్యూఢిల్లీ, డిసెంబర్ 17: అఖిలభారత కాంగ్రెస్ సంఘం వార్షిక మహాసభ జనవరి రెండవ వారంలో న్యూఢిల్లీలో జరుగగలదని తెలుస్తోంది.

ఈ విషయమై లాంఛనంగా కాంగ్రెసు కార్యవర్గం ఈనెల 19 న యిక్కడ సమావేశమై నప్పుడు నిర్ణయంజరుగవచ్చు.

ఢిల్లీ ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ బ్రహ్మప్రకాశ్ నిన్న ప్రధానిని కలుసుకొని ఏ. ఐ. సి. సి. మహాసభను ఢిల్లీలో జరిపేందుకు అవసరమైన ఏర్పాట్లను తాము చేయగలమని హామీయిచ్చినట్లు తెలుస్తున్నది.

ఈ వార్షిక సభలను మహారాష్ట్రలోని సాంగ్లీలో జరపాలని లఖీలో నిర్ణయించటం జరిగింది. కాని యిటీవలి భూకంపం ఫలితంగా ఈ సభాస్థలిని మార్చవలసిన ఆవశ్యకత ఏర్పడింది.

పైగా కాంగ్రెస్ అధిష్ఠానవర్గం సభ్యులు తాలూకుంది ఆధిలో నిర్మించిన తేక్రంలోనే 1968 జనవరి 5 నుండి 8 వరకు యీ సభలను జరిపవలసిందేనని అభిప్రాయంతో వున్నట్లు కూడా తెలుస్తున్నది.

బెంగాల్‌లో మధ్యంతర ఎన్నికలే శరణ్యం

రాష్ట్ర జనసంఘ అధ్యక్షుని భావం

మాల్దా, డిసెంబరు 17:— పశ్చిమ బెంగాల్‌లో ప్రస్తుతం ఏర్పడివున్న ప్రతిష్టంభనకు రాజ్యాంగరీత్యా పరిష్కారం వీధి కుదరనివిషయంలో రాష్ట్రపతి పాలన, మధ్యంతర ఎన్నికలే గత్యంతరమని జనసంఘం రాష్ట్రశాఖ అధ్యక్షులు శ్రీ హరిపాదభారతి సూచించారు. దానివలన రాష్ట్రంలో స్థిరంగా వుండగల ప్రజా ప్రభుత్వం నెలకొనగలదని చెప్పారు.

జనసంఘం పశ్చిమబెంగాల్ శాఖ వార్షిక సమావేశానికి అధ్యక్షత వహిస్తూ కమ్యూనిస్టుపార్టీకి ఎన్ని వర్గాలు, శాఖలు వున్నప్పటికీ ఆ పార్టీ మధ్యంతర ఎన్నికలలో బ్రహ్మాండమయిన విజయం సాధిస్తుందన్న భయాందోళనలు అనవసరమని, ప్రజలకు వారి పరిపాలన ఏమిటో బాగా అనుభవమయిందని వివరించారు. కమ్యూనిస్టులు, వారి అనుయాయులు లేకుండా ఒక జాతీయ సంఘటన వెంటనే ఏర్పడాలని, ప్రజాస్వామిక, దేశభక్తి గల శక్తులను మధ్యంతర ఎన్నికలలో గెలిపించుకోవాలని కోరారు.

శాంతి భద్రతలు ప్రస్తావిస్తూ ప్రస్తుత అస్తవ్యస్త రాజకీయ పరిస్థితులలో అన్నిటికంటె దారుణంగా దెబ్బతిన్నది శాంతి ఒక్కటేనని శ్రీ భారతి పేర్కొన్నారు. చట్టరాహిత్యమే ఎప్పుడు చట్టంగా చెలామణి అవుతోందని, భయాందోళనలు వ్యాపించివున్నాయని, ఇది చాలా ప్రమాదకరమని హెచ్చరించారు. ఒకవైపున చైనా పాకిస్తానేలు సరిహద్దులలో కాచుకునివుండగా, మరోమూల రాష్ట్రంలోనే మావో ఏజంట్ల కార్యకలాపాలు సాగుతుండగా, ప్రభుత్వము ప్రజలు ఉపేక్షాభావం వహించలేరని స్పష్టంచేశారు. స్వాతంత్ర్యాన్ని ప్రజాస్వామ్యాన్ని నామరూపాలు చేసే ప్రయత్నాలను అంతమొందించేందుకు దీక్షాబద్ధులు కావాలని కోరారు.

ప్రధానికి ఛటర్జీ లేఖ

శ్రీ ఎస్. సి. ఛటర్జీ (ఎం. పి.) ప్రధాని మంత్రికి వ్రాసిన ఒక లేఖలో మధ్యంతర ఎన్నికలద్వారా ప్రజాభిప్రాయం వ్యక్తం గనిస్తే శాసనోల్లంఘన గురించిన హంగామా లగిపోతుందని, భద్రత లేకపోవడం అనే ప్రసక్తే ఇక వుండదని సూచించారు. ప్రస్తుత చిక్కు పరిస్థితి పరిష్కారానికి ఏదో ఉత్తమమయిన మార్గమని తెలిపారు. పశ్చిమబెంగాల్‌ను పరిపాలించవలసింది "దా రెట్" మాత్రమేనని "తుపాకి గుండు" కాదని పేర్కొన్నారు. మంత్రివర్గం బర్తరఫ్ చేయడంలో గవర్నరు తప్పిదమే దేశాలని రాష్ట్రంలో అనేకమంది భావిస్తున్నారని, ఆ చర్యను కేంద్రం సమర్థించినందుకు విచారం తెలుపుతున్నారని వివరించారు. ప్రజాస్వామిక పద్ధతిలో డిసెంబర్ 18 న జ్యోతి సంఘటన ప్రభుత్వాన్ని పడిపోనిస్తే బాగుండేదని నిష్ఠంతేశారు. ఇప్పుడిక రాష్ట్రపతి పాలన, మధ్యంతర ఎన్నికలు ఒక్కటే పరియోపాయ మని కూడా తెలిపారు. దౌర్జన్యాలు సాగుతూ వుండడం, తరుచు విద్యా సంస్థలను మూసివేయడం తరుచు సమ్మెలేదని ఆ లేఖలో వ్రాశారు.

కాంగ్రెసేతర ప్రభుత్వాల పట్ల ఎస్.ఎస్.పి. వైఖరి

త్రిచూర్, డిసెంబర్ 17: వివిధ రాష్ట్రాలలోని కాంగ్రెసేతర ప్రభుత్వాలలో ఎస్. ఎస్. పి. కొనసాగడం గురించి తీవ్రంగా ఆలోచించవలసిన సమయం వచ్చిందని ఎస్. ఎస్. పి ఛైర్మన్ శ్రీ ఎస్. ఎం. జోషి నిన్న చెప్పారు.

పార్టీ రాష్ట్ర శాఖ రెండవ మహాసభలో ప్రసంగిస్తూ సమానాంతరంగా ప్రజల వాంఛితాలను కాంగ్రెసేతర ప్రభుత్వాలు నెరవేర్చలేక పోయాయన్నారు.

లోకాయిలో శాసన కార్యకలాపాలను శ్రీ జోషి బండించారు. కేంద్రప్రభుత్వం దానిని ప్రోత్సహిస్తున్నట్లు కూడా ఆరోపించారు.

రాష్ట్ర శాఖ అధ్యక్షుడు శ్రీ కె. చంద్రశేఖరన్ అధ్యక్షత వహించారు. రాష్ట్ర ప్రభుత్వంలోని ఇద్దరు ఎస్. ఎస్. పి. మంత్రులు శ్రీ పి. ఆర్. కురూప్ శ్రీ పి. కె. కుంజు కూడా పాల్గొన్నారు. శ్రీ జోషి తమ ప్రసంగంలో కాంగ్రెస్ ఇలా అన్నారు:

"కాంగ్రెసేతర ప్రభుత్వాలను కొనసాగనివ్వాలని కాంగ్రెసు ప్రభుత్వాలు చేస్తున్నవి మ్యాంగా చెప్పగలంటే ప్రజలకు కాంగ్రెసులో విశ్వాసం పోయింది. పాలనపై పార్టీలకు ఎన్నికల ఫలితాలే ఆ సంగతి ఋజువు చేస్తున్నాయి. చాలా రాష్ట్రాలలో కాంగ్రెసును ప్రజలు తోసివేస్తున్నారు. గతం పార్టీలలో పరివర్తనం అనేక విభేదాలున్నాకూడా వాటిని పరించారు. అయితే పార్లమెంటులో మాత్రం కాంగ్రెసు సంఖ్యాబలం సంపాదించుకోగలిగింది. ఎన్నికల ఫలితాలమంచి పాఠం నేర్చుకోవటంలేదు తోస్తున్నది."

"అధికారం సోగట్టుకున్న రాష్ట్రాలలో తిరిగి అధికారంకోసం కాంగ్రెసు పట్టుదల చూస్తున్నది. పంజాబ్, హర్యానా, బంగారు జాతులు నిదర్శనం. ఇప్పుడు యు. పి. బీహారులలో ప్రభుత్వాలు కూలగొట్టడానికి వాయిదాలు ప్రయత్నిస్తున్నాయి."

భాషాసమస్య ప్రస్తావిస్తూ ప్రధాని డి. ఎం. కె. కు తమ పార్టీకి విరోధిప్రకటించి, పుస్తదన్నారు. హిందీని ఇష్టంలేని వారిపై ఎలా రుద్దకూడదో అలాగే సంస్కృతమునుకూడా ఇష్టంలేని వారిపై రుద్దకూడదని డి. ఎం. కె. గుర్తించాలని కోరారు.

భాగల్‌పూర్‌లో ప్రశాంత స్థితి

భాగల్‌పూర్, డిసెంబర్ 17: గత బుధ, గురువారాలలో తీవ్రమైన మత సంఘర్షణలు సంభవించిన భాగల్‌పూర్‌లో యిప్పుడు పరిస్థితి ప్రశాంతంగా వున్నదని అధికారులు తెలియజేశారు.

ఈ పట్టణంలో మొత్తం ముగ్గురు మరణించడం జరిగింది.

బీహారు ముఖ్యమంత్రి శ్రీ మహామాయా ప్రసాద్‌సిన్హా మరో యిద్దరు రాష్ట్ర మంత్రులతోనూ, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శితోనూ కలసి పట్టణంలోని ప్రదేశాలను సందర్శించారు. పరిస్థితిని గురించి ఆయన స్థానికాధికారులతో, రెండు మతవర్గాల నాయకులతోను చర్చలు జరిపారు.

మత సామరస్యపూర్వక పిలుపును ఒక "శాంతి సందేశం" ఏర్పాటైంది.

రాయపూర్‌లో బాష్పవాయు ప్రయోగం

రాయపూర్, డిసెంబర్ 17: రాయపూర్‌లో ఆయుర్వేద కళాశాల విద్యార్థులు మొన్న రాత్రి నినాదాలను ఉచ్చరించి 'దివిటీల పోలీసులు' అనుచు ప్రజల్లోనికి వెళ్లడంలో వారిని చెదరగొట్టడానికి పోలీసులు 15 బాష్పవాయు టపాకాయలను ప్రయోగించారు.

ప్రభుత్వ సర్వీసులోవున్న యితర వైద్య పట్టభద్రులలో సమానంగా ఆయుర్వేద పట్టభద్రులకు కూడా వేతనాలు యివ్వాలని కోరుతూ ఈ విద్యార్థులు కొద్ది కాలంగా సమ్మె జరుపుకున్నారు.

బాష్పవాయు ప్రయోగానంతరం విద్యార్థుల గుంపులు చెదిరిపోయి ఆయుర్వేద కళాశాలలోను, వసతిగృహంలోను తలదాచుకొన్నారు.

విద్యార్థులు పోలీసులపై రాళ్లు రువ్వారని, నుంచుకున్న దివిటీలను గూడా విసిరారని అదనపు మజిస్ట్రేట్ అన్నారు.

ఆయుర్వేద కళాశాల భవనం చుట్టూ గట్టి పోలీసు బందోబస్తును ఏర్పాటుచేశారు.

"జాగ్రత్తగా పట్టుకెళ్లాలి అని వ్రాయాలా?"

"అవసరం లేదు. అది సదరన్ రోడ్‌వేస్ ద్వారా వెళ్తున్నది."

